# C) కాంపోజిట్ – తెలుగు – 10వ తరగతి

# 2021 పబ్లిక్ పరీక్ష – ప్రశ్నాపత్రం రూపకల్పన

## మార్గదర్శకాలు

- 10వ తరగతి తెలుగులో కాంపోజిట్ తెలుగును అభ్యసించే వారికి ప్రథమ భాష తెలుగును వినియోగిస్తారు.
- దీనిలోని 12 పాఠాలలోని చుక్క ('✡') గుర్తున్న పాఠాలను, ఉపవాచకం రామాయణాన్ని కాంపోజిట్ తెలుగును అభ్యసించేవారికి బోధిస్తారు.
- కోవిడ్-19 మహమ్మారివల్ల ఈ విద్యాసంవత్సరం కోసం అనగా 2020-21 కోసం విద్యాప్రణాళిక, పరీక్ష ప్రశ్నాపత్రాల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నవి.
- కాబట్టి 10వ తరగతి కాపోంజిట్ తెలుగును అభ్యసించేవారి కోసం సూచించిన పాఠ్యాంశాల నుండే ప్రశ్నాపత్రాన్ని రూపొందించాలి.
- ప్రభుత్వాదేశాల ప్రకారం 4వ పాఠం కొత్తబాట, 5వ పాఠం నగరగీతం, 11వ పాఠం భిక్ష పాఠ్యాంశాలను పబ్లిక్ పరీక్షల నుండి మినహాయించారు. అలాగే కాంపోజిట్ కోర్సులో భాగంగా 2వ పాఠం ఎవరి భాష వాళ్ళకు వినసొంపు, 5వ పాఠం నగరగీతం, 9వ పాఠం జీవనభాష్యం, 10వ పాఠం గోలకొండ పట్టణం ఇంతకు ముందే మినహాయించారు.
- కాబట్టి 10వ తరగతి కాంపోజిట్ కోర్సుగా తెలుగును అభ్యసించేవారికోసం 2021 పబ్లిక్ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని మిగిలిన పాఠాల ఆధారంగానే రూపొందించాలి. 1. దానశీలము, 3. వీరతెలంగాణ, 6. భాగ్యోదయం, 7. శతకమధురిమ, 8. లక్ష్యసిద్ధి, 12. భూమిక, పాఠాలు, ఉపవాచకం రామాయణం ఆధారంగా ప్రశ్నపత్రాన్ని రూపొందించాలి.

- ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ప్రశ్నాపత్రంలోని సామర్థ్యాలవారీ భారత్వంలో ఎలాంటి మార్పులేదు.
- కాని ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి కోసం 2021 పబ్లిక్ పరీక్షలో విద్యార్థులకు భారంకాకుండా ఉండడానికి ప్రశ్నల సంఖ్యను పెంచి ఛాయిస్ ఇస్తున్నారు.
- ఇందుకోసం '60' మార్కుల ప్రశ్నాపత్రాన్ని గతంలోలాగానే రూపొందించాలి.

## సామర్థ్యాల వారీగా ప్రశ్నలు – మార్కుల వివరాలు

### అ) సామర్థ్యాల వారీగా భారత్వం / ప్రశ్నలు, మార్కులు

| | |
|---|---|
| 1. అవగాహన-ప్రతిస్పందన | 15 మార్కులు |
| 2. స్వీయరచన | 3×3=9 (లఘుసమాధాన ప్రశ్నలు) |
| | 3×5=15 (వ్యాసరూప సమాధాన ప్రశ్నలు) |
| 3. సృజనాత్మకత | 1×6=6 మార్కులు |
| 4. పదజాలం | 8×1=8 మార్కులు |
| 5. వ్యాకరణాంశాలు | 7×1=7 మార్కులు |
| **మొత్తం** | **60 మార్కులు** |

## అ) సామర్థ్యాల వారీగా ప్రశ్నలు, మార్కుల వివరాలు :-

### I. అవగాహన-ప్రతిస్పందన - 15 మార్కులు

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 1. పరిచిత గద్యం | 5 మార్కులు<br>(5×1=5 మార్కులు) | • ఉపవాచకం 'రామాయణం' నుండి 'పేరా' ఇవ్వాలి.<br>• దీని ఆధారంగా అవగాహన ప్రశ్నలు '5' ఇవ్వాలి.<br>• ఒక్కొక్క దానికి '1' మార్కు చొప్పున 5 మార్కులు ఉండాలి. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 2. పరిచిత పద్యం | 10 మార్కులు | • సూచించిన పాఠ్యంశాలలోని చుక్క గుర్తు పద్యాలను ఇవ్వాలి.<br>• ఇందుకోసం మూడు ప్రశ్నలు ఇస్తే ఒక దానికి జవాబు రాయాల్సి ఉంటుంది.<br>• వీటిలో రెండు ప్రశ్నలు పద్యాన్ని పూరించి భావం రాయమనడానికి ఇవ్వాలి. 3వ ప్రశ్న పద్యమిచ్చి ప్రతిపదార్థం రాయమనాలి. వీటిలో ఏదైనా ఒక దానికి జవాబు రాయాల్సి ఉంటుంది.<br>• దీనికి 10 మార్కులు ఉంటాయి. |

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత - 30 మార్కులు**

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 1. స్వీయరచన<br>అ) లఘు సమాధాన ప్రశ్నలు | 3×3 = 9 మార్కులు | • ఇందుకోసం సూచించిన పాఠాల ఆధారంగా ప్రశ్నలను రూపొందించాలి. మొత్తం 6 ప్రశ్నలు ఇవ్వాలి. వీటిలో 3 ప్రశ్నలకు జవాబులు రాయాల్సి ఉంటుంది. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| | | • రచయిత / కవి పరిచయం ఆధారంగా రెండు ప్రశ్నలు ఉండాలి. ఒక ప్రశ్న పద్యభాగం పాఠం ఆధారంగా, మరొక ప్రశ్న గద్యభాగం పాఠం ఆధారంగా ఇవ్వాలి.<br>• మిగతా 4 ప్రశ్నల కోసం 2 ప్రశ్నలను పద్యభాగం పాఠాలు, మరొక రెండు ప్రశ్నలను గద్య భాగం పాఠాల ఆధారంగా ఇవ్వాలి.<br>• మొత్తం '6' ప్రశ్నలను కలిపి వరుసగా ఇవ్వాలి. వేర్వేరు విభాగాలుగా ఇవ్వకూడదు.<br>• ఇలా 6 ప్రశ్నలిస్తే 3 ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఒక్కొక్క ప్రశ్నకు 3 మార్కుల చొప్పున మొత్తం 9 మార్కులు ఉంటాయి. |
| ఆ) వ్యాసరూప సమాధాన ప్రశ్నలు | $3 \times 5 = 15$ మార్కులు | • ఇందుకోసం సూచించిన గద్య, పద్య భాగం పాఠాలతోపాటు ఉపవాచకం రామాయణం నుండి ప్రశ్నలను రూపొందించాలి. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| | | • గద్యభాగం పాఠాల ఆధారంగా ‘3’ వ్యాసరూప సమాధాన ప్రశ్నలు ఇవ్వాలి. వీటిలో ఒక ప్రశ్నకు జవాబు రాయాలి.<br>• అలాగే పద్యభాగం పాఠాల ఆధారంగా ‘3’ వ్యాసరూప సమాధాన ప్రశ్నలు ఇస్తే ‘1’ ప్రశ్నకు జవాబు రాయాల్సి ఉంటుంది.<br>• ఉపవాచకం రామాయణం ఆధారంగా ‘3’ ప్రశ్నలు ఇస్తే ‘1’ ప్రశ్నకు జవాబు రాయాల్సి ఉంటుంది.<br>• ఇలా గద్య, పద్య, ఉపవాచక ప్రశ్నల నుండి ఒక్కొక్క ప్రశ్నచొప్పున 3 ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఒక ప్రశ్నకు 5 మార్కుల చొప్పున 3 ప్రశ్నలకు మొత్తం 15 మార్కులు ఉంటాయి. |
| 2. సృజనాత్మకత | 1×6 = 6 మార్కులు | • ఇందుకోసం సూచించిన పాఠాలలోని సృజనాత్మక ప్రశ్నల ఆధారంగా ప్రశ్నలు రూపొందించాలి. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| | | • మూడు ప్రశ్నలు ఇస్తే ఒక ప్రశ్నకు జవాబు రాయాల్సి ఉంటుంది.<br>• దీనికి '6' మార్కులు ఉంటాయి. |

III. భాషాంశాలు - 15 మార్కులు

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 1. పదజాలం | 8×1=8 మార్కులు | • సూచించిన పాఠాల ఆధారంగా ప్రశ్నలను ఇవ్వాలి.<br>• మొత్తం 8 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు 1 మార్కు చొప్పున '8' మార్కులు ఉంటాయి.<br>• వీటిలో రెండు పదాలు ఇచ్చి సొంతవాక్యాలు రాయమనాలి.<br>• మిగతా '6' ప్రశ్నలను బహుళైచ్ఛిక ప్రశ్నలు రూపంలో ఇవ్వాలి.<br>• పదాలకు అర్థాలు, నానార్థాలు, పర్యాయపదాలు, వ్యుత్పత్తి అర్థాలు, జాతీయాలు మొదలగు వాటి నుండి ప్రశ్నలు ఇవ్వాలి. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 2. వ్యాకరణాంశాలు | 7×1=7 మార్కులు | • ఇందుకోసం పాఠ్యపుస్తకంలోని కాంపోజట్ కోర్సు కోసం ఉద్దేశించిన అన్ని పాఠాలను పరిగణనలోనికి తీసుకోవాలి. ఈ పాఠాలలోని వ్యాకరణాంశాల ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలి.<br>• మొత్తం 7 ప్రశ్నలు ఉండాయి. ఒక్కొక్క ప్రశ్నకు '1' మార్కు చొప్పున 7 ప్రశ్నలకు 7 మార్కులు ఉంటాయి.<br>• ఇవన్నీ కూడా బహుళైచ్ఛిక ప్రశ్నల రూపంలో ఉంటాయి.<br>• సంధులు, సమాసాలు, అలంకారాలు, ఛందస్సు, మొదలగు వాటి నుండి ప్రశ్నలు ఇవ్వాలి. |

గమనిక :
- ప్రశ్నలు నిర్దిష్టంగా, సూటిగా ఉండాలి.
- గందరగోళపరిచేలా వాక్య నిర్మాణం, పదజాలం ఉండరాదు.
- అక్షర దోషాలు ఉండకూడదు.
- జవాబు నిడివిని పరిగణనలోకి తీసుకొని ప్రశ్నలను రూపొందించాలి.
- ప్రశ్నాపత్రం రూపొందించేవారు విధిగా జవాబులను రాసి బోర్డుకు సమర్పించాలి.

**03T (A)**

# ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష – 2021 మాదిరి ప్రశ్న పత్రం

## ప్రథమ భాష – తెలుగు

## (కాంపొజిట్ కోర్స్)

## (పార్ట్ ఏ & బి)

**సమయం : 3 గం.15 ని.లు** **మార్కులు : 60**

**సూచనలు:**

1. జవాబులు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణముగా చదివి అవగాహన చేసుకోండి.
2. పార్ట్- 'ఏ' లో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను విడిగా జవాబు పత్రంలో రాయండి.
3. పార్ట్ – 'బి' లో ఇచ్చిన అన్ని ప్రశ్నల జవాబులను అందులోనే రాసి పార్ట్ – 'ఏ' జవాబు పత్రముతో జతచేయండి.

## పార్ట్- ఏ

**సమయం : 1 గం.45 ని.లు.** **మార్కులు 45**

**I. అవగాహన – ప్రతిస్పందన - 15 మార్కులు**

**అ) కింది గద్యాన్ని చదువండి. క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి. 5X1=5**

రామలక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు సిద్ధాశ్రమం చేరుకున్నాడు. అదే అతని యజ్ఞ భూమి. రామలక్ష్మణులు వినయంగా చేతులు జోడించి గురువు గారిని యజ్ఞ దీక్షను స్వీకరించమని ప్రార్థించారు. మన్నించాడు మహర్షి. యజ్ఞదీక్షితుడయ్యాడు. మరునాడే యజ్ఞం ప్రారంభమైంది. ఆరు రోజులపాటు సాగే ఈ యజ్ఞ విషయంలో అత్యంత జాగరూకులై ఉండమని రామలక్ష్మణులకు సూచించారు మునులు ఐదు రోజులైంది.

కాంతి మీద కునుకు లేకుండా యజ్ఞాన్ని కాపాడుతున్నారు రామలక్ష్మణులు. ( కర్తవ్యాన్ని నెరవేర్చడంలో ఇంత నిష్ఠ ఉండాలి). చివరి రోజు ఉన్నట్టుండి ఒక్కసారిగా యజ్ఞకుండం నుండి జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఇది రాక్షసుల రాకకు సూచన.

1. యజ్ఞ దీక్షితులైన వారెవరు?
2. రామలక్ష్మణ విశ్వామిత్రులు వెళ్ళిన ఆశ్రమము ఏది?
3. యాగం ఎన్ని రోజులు సాగింది?
4. రామలక్ష్మణులు జాగరూకతతో ఉండాలని సూచించినది ఎవరు?
5. చివరి రోజు ఏమి జరిగినది?

**ఆ) కింది వాటిలో ఒక ప్రశ్నకు జవాబివ్వండి. 1 X 10=10**

6. తెలగాణమ్మున గడ్డి పోచయున్ ____________

______________________________________

______________________________________

________________________________ దివిన్

పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి తాత్పర్యం రాయండి.

7. భవదీయార్చన _________________________

______________________________________

______________________________________

________________________________ సర్వేశ్వరా.

పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి తాత్పర్యం రాయండి.

8. ఈ కింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి.

కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁడై నిండు బ్రహ్మాండముం
గలఁడే మాన్పనొకండు? నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్
వలదీ దానము గీనముం; బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా!

**II. స్వీయరచన**

**అ) కింది వాటిలో ఏవైనా మూడు ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

**3X3=9**

9. ధూర్జటి గురించి రాయండి.
10. భాగ్యోదయం పాఠ్యాంశ రచయిత గురించి పరిచయం చేయండి.
11. తెలుగు రేగడిలో జిగిమెండుమాతరో! అని కవి ఎందుకన్నాడో వివరించండి.
12. హాలికుని గూర్చి పోతన చెప్పిన వాక్యాలు రాయండి.
13. 'టక్సాలి' గురించి సామల చెప్పిన అంశాలను రాయండి.
14. 'సమష్టి యజ్ఞం' అంటే ఏమిటో మీ పాఠం ఆధారంగా రాయండి.

**ఆ) కింది వాటిలోనుండి ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో జవాబు రాయండి.**

**1 X 5 = 5**

15. గురువు మాటను కాదని బలి దానం చేయడం తగునా? మీ అభిప్రాయాన్ని తెలుపండి?
16. తెలంగాణ వీరుల పరాక్రమాన్ని వివరించండి?
17. శతకములు నైతిక విలువలను పెంపొందిస్తాయి. ఎలాగో సమర్థించండి.

**ఇ) కింది వాటిలోనుండి ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో జవాబు రాయండి.**

**1 X 5 = 5**

18. మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాలు తొలగాలంటే చదువుకోవడమే మార్గం. భాగ్యోదయం పాఠ్యాంశం ఆధారంగా సమర్థించండి.
19. తెలంగాణ మలి ఉద్యమంలో ముఖ్య ఘట్టాలను వివరించండి?
20. భూమిక పాఠ్య భాగం ఆధారంగా పీఠిక ప్రక్రియను వివరించండి?

**ఈ) కింది వాటిలోనుండి ఏదైనా ఒక ప్రశ్నకు జవాబును పది వాక్యాలలో రాయండి.**

**1 X 5 = 5**

21. సీతారామ కల్యాణ వృత్తాంతాన్ని తెల్పండి.
22. హనుమ సీతను కలుసుకున్న విధానాన్ని వివరించండి.
23. శ్రీరామ జటాయువుల సంభాషణను రాయండి.

**III. సృజనాత్మకత**

**అ) ఏదేని ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1 x 6 = 6**

24. కరోనా గురించి పాటించాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి?
25. మంచి మిత్రుని లక్షణాలను తెలుపుతూ ఒక గేయం రాయండి?
26. హైదరాబాదు నగరం గొప్పతనాన్ని గూర్చి ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణ రూపంలో రాయండి?

<<<>>>

**03T (B)**

# ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష – 2021 మాదిరి ప్రశ్న పత్రం

## ప్రథమ భాష – తెలుగు

## (కాంపొజిట్ కోర్స్)

## పార్ట్- బి

**సమయం: 30 ని.లు.** **మార్కులు 15**

**సూచనలు**:

1. విద్యార్థులు జవాబులను ఈ ప్రశ్న పత్రములోనే నిర్దేశించిన స్థలం (బ్రాకెట్లలో) నే రాయాలి.
2. జవాబులు రాసి దీనిని PART- A జవాబు పత్రానికి జత చేయాలి.

**I. భాషాంశాలు:** **15 మార్కులు**

**i) పదజాలం** **(8 మార్కులు)**

**అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.** **2 x 1 = 2**

1. ఏకాగ్రత : ______________________________
2. తివిరి : ______________________________

**ఆ) సరైన సమాధాన గుర్తు ( A/B/C/D) ను బ్రాకెట్లలో రాయండి?** **6 x 1 = 6**

3. క్రతువులో నెయ్యి వేసి ఆహుతి ఇస్తారు. గీత గీసిన పదానికి అర్థం ఏమిటి? ( )

A) యజ్ఞం B) అన్నము C) వేగము D) జలము

4. వార్ధి, జలధి పర్యాయ పదాలు గల పదము ( )

A) వాలము B) సముద్రము C) కబోది D) విరోధి

5. 'కులము' ఈ పదానికి నానార్థాలు ( )

A) కాలము, బలము B) ఋణము, ఫణము

C) వంశం, శరీరం D) వాన, జాణ

6. అతని మాటలు నాకు <u>ఆశ్చర్యం</u> కలిగించాయి. గీత గీసిన పదానికి వికృతి

( )

A) అచ్చెరువు B) ఆశ్చర్యం C) ఆచారం D) చెరువు

7. కింది వాటిలో సరైన ప్రకృతి వికృతి జంటను గుర్తించండి. ( )

A) కార్యం – కారణము B) విజయం – వినయం

C) కార్యం – కర్జం D) కార్యం – కావ్యం

8. "ముల్లోకములను జయించిన వాడు" దీనికి సరిపోవు వ్యుత్పత్తి పదం

( )

A) త్రిమూర్తి B) త్రివిక్రముడు C) త్రినేత్రుడు D) త్రిగుణుడు

**ii) <u>వ్యాకరణాంశాలు</u> : 7 x 1 =7**

9. "కులాచార్యుడు" విడదీసి రాస్తే ( )

A) కు+ఆచార్యుడు B) కుల+చార్యుడు

C) కుల+ఆచార్యుడు D) కులా+చార్యుడు

10. అకారమునకు ఇ, ఉ, ఋ లు పరమైన ఏ, ఓ, అర్‌లు ఆదేశముగా వచ్చు సంధి ---- ( )

A) యణాదేశ సంధి B) వృద్ధి సంధి

C) సవర్ణదీర్ఘ సంధి D) గుణ సంధి

11. “ భూత ప్రేతములు ” ఏ సమాసము ( )

A) ద్వంద్వ సమాసము B) ద్విగు సమాసము

C) కర్మధారయము D) ఏది కాదు

12. ద్విగు సమాసానికి ఉదాహరణ ( )

A) నాలుగుపైపులు B) త్రినేత్రుడు

C) మానవోత్తముడు D) సరాసరి

13. “ మ, స, జ, స, త, త, గ ” అనే వృత్త గణములు కలిగిన పద్యం ( )

A) ఉత్పల మాల B) మత్త కోకిల C) కందము D) శార్దూలము

14. “ గడబిడ నడకల గొడుగును పడకుండ ” ఈ వాక్యంలోని అలంకారము

( )

A) శ్లేషాలంకరము B) వృత్త్యనుప్రాసము

C) ఉపమలంకారము D) రూపకాలంకారము

15. “ సుదీర్ఘ జాలం అణచివేయబడిన జాతి తన గొంతు వినిపిస్తుంది ” అని నెహ్రూ అన్నాడు ( )

A) ప్రత్యక్ష కథనం B) పరోక్ష కథనం

C) కర్తకి వాక్యం D) సంయుక్త వాక్యం

<<>>